

నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయండి..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో నైపుణ్యాభివృద్ధి కేంద్ర ఏర్పాటు చేయాలని కందుకూరు నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ అధ్యక్షురాలు పువ్వాడ మౌనిక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. మౌనికతో పాటు ప్రొఫెషనల్ వింగ్స్ నాయకులు మందలపు నాగేశ్వరరావు, ఇంకా పలువురు తాడేపల్లిలో లోకేష్ ను మంగళవారం కలిశారు. కందుకూరు నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతమని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ ప్రాంత యువత ఎదురు చూస్తోందని చెప్పారు. వారి ఆశయాలకు అనుగుణంగా కందుకూరు ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి వివిధ అంశాలలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని లోకేష్ కు విన్నవించారు. కాగా తాము చెప్పిన అంశాలపై లోకేష్ సానుకూలంగా స్పందించారని మౌనిక తెలిపారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన మౌనిక

నెల్లూరులో

16,17, 18 తేదీల్లో

సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 16, 17, 18 తేదీల్లో మూడు రోజులపాటు నగరంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిప్పిరెడ్డి ప్రసాద్, కె అజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నాయకులు మీడియాకు వివరాలు వెల్లడించారు. సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని చుకుని 16న సాయంత్రం 4 ం గంటలకు ఎబిఎం కాంపౌండ్ నుంచి నర్తకి సెంటర్ వరకు మహాప్రదర్శన ఉంటుందన్నారు. అనంతరం నర్తకి సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు డాక్టర్ హేమలత, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి, నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు , రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. నగరంలో మూడు రోజుల పాటు జరగనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చిస్తామన్నారు. భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తప్పటడుగులు వేస్తుందన్నారు. చిరుద్యోగులపై తమ ప్రతాపాన్ని చూపిస్తుందన్నారు. బలవంతపు రాజీనామాలతో రాజకీయ వేధింపులకు పాల్పడుతుందన్నారు. టిడిపి నాయకులు, మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులందరినీ ఫర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు కనీస వేతనంగా రు.27 వేలు అందజేయాలన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి కే. పెంచల నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్, కార్యదర్శి జి. నాగేశ్వరరావు, జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు ఎం. రాజా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదిర్శ కె అజయ్‌కుమార్

అవయవదానంపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : అంతర్జాతీయ అవయవ దినోత్సవ సందర్భంగా మంగళవారం మెడికల్ కాలేజీ విద్యార్థులు ,అధ్యాపకుల అధ్వర్యంలో సింహపురి దేహ సమర్పణ సంస్థ భాగస్వామ్యంతో మెడికల్ కాలేజీలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అవయవ దానంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా వైద్య విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. గోవిందు,ఇంఛార్జ్ సూపరింటెండెంట్ డా. కాలేషా బాషా,సింహపురి దేహ సమర్పణ సంస్థ జిల్లా అధ్యక్షురాలు విజయమ్మ,తిక్కవరపు సుకుమార్ రెడ్డి , భారతి,పినాకినీ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల వైద్యవిద్యార్థులు ,అధ్యాపకులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదక ద్రవ్యాల వినియోగం యొక్క ప్రమాదాన్ని విద్యార్థులకు వివరించే నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి రామాంజనేయులు, డాక్టర్ పి రాజగోపాల్, శ్రీ కే నరేష్ రాజా, శ్రీ కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిడిఎస్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నారాయణ దంత వైద్యకళాశాలలో బిడిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రదీప్ (20) అనే విద్యార్థి తాను ఉంటున్న హాస్టల్‌లోని ఐదవ అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతపురం జిల్లాకు చెందిన ఈ విద్యార్థి నారాయణ దంత వైద్యకళాశాలలో బిడిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో వైద్యవిద్యనభ్యసిస్తున్న రాహుల్ అనే విద్యార్థితో ప్రదీప్ సన్నిహితంగా ఉండే వాడు. ఇద్దరి మధ్య ఏమి జరిగిందో ఏమో తెలియదు కాని సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం బయట ప్రపంచానికి తెలియకుండా నారాయణ కళాశాల యాజమాన్యం, పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. సహచర విద్యార్థుల ద్వారా ఈ సమాచారం రూరల్‌పోలీసుల దృష్టికి రావడంతో పోలీసు అధికారి మారుతీ కృష్ణ నారాయణ దంత వైద్య కళాశాలకు చెందిన హాస్టల్‌కు వెళ్లి పరిశీలిం చారు. ప్రదీప్ మృతి చెందిన సమాచారం తల్లిదండ్రులకు తెలియజేశారు. ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి మృత దేహాన్ని రాత్రి బాగా పొద్దుపోయే వరకు కళాశాలకు చెందిన వైద్యశాలలోనే ఉంచినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు. అనంతరం తల్లి దండ్రులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

విద్యార్థి మృతదేహం

రెవెన్యూ సదస్సులకు ప్రత్యేక అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల 16వ తేదీ నుంచి జరగనున్న రెవెన్యూ సదస్సులకు మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తూ కలెక్టర్ ఒ.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 16వ తేదీ నుండి సెప్టెంబరు 30వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు కలెక్టర్ జిల్లా, డివిజన్‌స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఈ మేరకు గ్రామాల్లో సదస్సుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని ప్రత్యేకాధికారులను కలెక్టరు ఆదేశించారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-నెల్లూరు భారత ప్రభుత్వ సూచనల మేరకు లీడ్ బ్యాంక్ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో డికె డబ్ల్యూ కళాశాలలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ కు విశేష స్పందన లభించింది. ఈనెల 15వ తేదీ వరకు భారతదేశ విభజన భయానక దినోత్సవం సందర్భంగా నగరంలోని డికె కళాశాలలో కళాశాలలో అప్పటి భారతీయులు పడిన కష్టాలు, ప్రాణనష్టాలను స్మరిం చుకుంటూ ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు ఎగ్జిబిషన్ కు అధిక సంఖ్యలో విద్యార్థులు, సందర్శకులు విచ్చేసి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల జీవిత గాథలను తెలుసుకున్నారు.ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అటవీశాఖాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐకమత్యంతో కూడిన భారతావనిని చూడడానికి ప్రతిఒక్కరూ తమ వంతు కషి చెయ్యాలని కోరారు. ఎల్డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ప్రిన్సిపల్ గిరి, డికెడబ్ల్యు కళాశాల సిబ్బంది, కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎ నాగరాజు హాజరయ్యారు.

మూర్ఛ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య సేవలు

ప్రజాశక్తి- నెల్లూరు

నారాయణ హాస్పిటల్లో మూర్ఛ వ్యాధి రోగుల కోసం ఒక ప్రత్యేక క్లినిక్‌ను ఏర్పాటు చేసామని న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్.ఎస్ సంపత్‌కుమార్ తెలిపారు. మంగళవారం నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మూర్ఛ వ్యాధిగ్రస్తులు స్వేచ్ఛాయుత జీవితాన్ని గడవలేక, మానసికంగా కంగిపో తుండేవారన్నారు. వైవాహిక జీవితంలో అడుగు పెట్టాలన్నా, ఒంటరిగా ప్రయాణించాలన్నా వీలుకాక ఆత్మన్యూనత భావంతో సతమతమౌతుండే వారన్నారు. ఈ మూర్ఛ వ్యాధికి సరైన అవగాహన లేక, ఆర్థిక స్థోమత లేక చికిత్సలు పొందలేక మరణాలు సంభవించిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఈ స్పెషల్ క్లినిక్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ ఎస్.ఎ సాయికిరణ్ మాట్లాడుతూ మూర్ఛ వ్యాధికి శస్త్రచికిత్స సదుపాయం భారతదేశంలో కొద్దిచోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, మూర్ఛ వ్యాధి నిర్ధారణ, శస్త్రచికిత్సకు అవసరమైన అత్యంత అధునాతన పరికరాలు తమ వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. పూర్తి సమాచారం కోసం 96 40100555 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. హరీష్, న్యూరాలజిస్ట్ డాక్టర్ డి.ఆర్ అనూష, నారాయణ హాస్పిటల్ ఎజీఎం. ఎ.సి శేఖర్ రెడ్డి ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు

నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయంపై ఉక్కుపాదం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నిషేధిత కాలుష్య కారక ప్రమాణాలను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కఠినంగా అమలు చేస్తున్నామని ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పేర్కొన్నారు. కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్ హౌస్ పేట, పప్పుల వీధి, రేబాల వారి వీధి ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. వివిధ దుకాణాల నుంచి 200 వందల కేజీల నిషేధిత ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలపై సమీప సచివాలయం లేదా కార్పొరేషన్ లో సమాచారం అందించాలని కోరారు. శానిటేషన్ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : తహశీల్దార్ పద్మజను మంగళవారం జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలి శారు. జనసేన పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కోసూ రు నారాయణ, తోటపల్లి నాయకులు ధోనిపర్తి పరం ట య్య (ఆర్ఎంపి), డాక్టర్ ఇంగిలాల సాయి, ఇంగిలాల సుధాకర్, కోసూరు సాయి తదితరులు తహశీల్దార్‌ను కలిశారు. ఇటీవల అధికార బాధ్యతలు చేపట్టిన సంద ర్భాన్ని పురస్కరించుకుని ఆమెను కలిసిన ట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ ప థకాలను, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని కోరారు. కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్ శివయ్య , జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకాగ్రత..విజయానికి సోపానాలు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : విద్యార్థులు తమలోని శక్తి సామర్థ్యాలను తెలుసుకొని, ఏకాగ్రత కలిగి ఉంటే విజయం సాధించడానికి అన్ని మార్గాలు దగ్గరవుతాయని ఇంటర్నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ అధ్యక్షులు వై. శ్రీనివాస్ పేర్కొన్నారు . నెల్లూరు డికే.బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవా పథకం విభాగాలు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఏకాగ్రత, జ్ఞానం, నైతికతలే మన విజయానికి సోపానాలని విద్యార్థినులకు ఉద్బోధించారు.స్త్రీ వల్లనే మంచి కుటుంబం, తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. స్త్రీ శక్తి సామర్థ్యాల మీదనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ కె .కుసుమకుమారి.పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని ,అప్రమత్తంగా ఉండాలని కెరీర్ గైడెన్స్ ప్రమోటర్ మల్లికార్జున తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డా%క్ష్మీక్ష్మీ% ఏ. శ్రీనివాసులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి .కరుణకుమారి , బి .ప్రసన్న, టి. భారతి, కామర్స్ లెక్చరర్ పెంచల నరసింహం ఉన్నారు.

పశుపోషకులకు సూచనలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని గేదెలు, ఇతర మూగజీవాలు ఏదైనా సమస్యలతో అనారోగ్యానికి గురైతే వెంటనే మండల పశు వైద్యాధికారులను సంప్రదించాలని పోకూరు పశువైద్యాధికారి డాక్టర్ పులి వంశీ సూచించారు. మంగళవారం మండలం లోని కూనిపాలెం గ్రామంలో కమ్మ వెంకట నరసింహం కు చెందిన చూడి గేదె డెలివరీ సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతుండగా సదరు పాడి రైతు పశువైద్యాధికారి పులి వంశీని ఫోన్‌లో సంప్రదించారు. డాక్టర్ వంశీ వెంటనే కూనిపాలెం గ్రామానికి వెళ్లి చూడి గేదెను పరీక్షించారు. గంట శ్రమించి దూడను డెలివరీ చేశారు. ప్రస్తుతం గేదె, దూడ ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్ వంశీ పశు పోషకలకు వివరించారు. ఈ సందర్భంగ ఆయన పశుపోషకులకు పలు సూచనలు చేశారు. డాక్టర్ వంశీ తో పాటు పశు వైద్య సహాయకులు కిరణ్, తిరున్, చౌదయ్య, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు శాఖ గ్రంథాలయంలో మంగళవారం స్వాతంత్ర్యం వేడుకల్లో భాగంగా గ్రంథాలయంలో జాతీయ జెండా రూపొందించిన పింగళి వెంకయ్య , బళ్లారి రాఘవ మహనీయులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

మైనారిటీల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమం అమలులో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి, కోసం 15 శాతం నిధులు తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. ప్రధానమంత్రి 15 ఏళ్ల అమలు కార్యక్రమంపై త్రైమాసిక సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలో శంకరన్ హాల్లో మంగళవారం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం అమలు చేస్తున్న 25 శాఖలలో అధికారులు లక్ష్యాలను నిర్ధారించుకుని ప్రతి పథకంలో 15శాతం మైనారిటీల అభివద్ధి, సంక్షేమాన్ని కేటాయించి ఖర్చు చేయాలన్నారు. ఈ పథకం అమలులో వెనుకబడిన శాఖల అధికారులు మూడు నెలల్లో జరిగే సమావేశం నాటికి ప్రగతి సాధించాలని అన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం. శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష ఏపీ డి ఉషారాణి, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, మెప్మా పీడీ రవీంద్ర ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని బొంత వారి పాలెం సమీపంలో బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఎస్ఐ బాల మహేందర్ నాయక్ వివరాల మేరకు కందుకూరులోని కోటారెడ్డి నగర్ కి చెందిన, ముల్లూరి పృథ్వీచంద్ర(27) సాఫ్ట్వేర్ ఉద్యోగి, ఇతను బైక్‌పై కందుకూరు నుండి అత్తింటి వారి పాలెం పోలేరమ్మ తిరునాళ్లకు వెళ్తున్నాడు. హెరిటేజ్ డైరీ-ఐటిఐ కాలేజీ మధ్య ఉన్న మలుపు దగ్గరకు వెళ్లేసరికి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి రోడ్డు మార్జిన్ దిగాడు. మళ్లీ వేగంగా మెయిన్ రోడ్డు ఎక్కే సమయంలో బైక్ అదుపుతప్పింది. దీంతో పృథ్వీ చంద్ర వెనుక కూరొక్కున్న వెంకట రాంభూపాల్ చౌదరి ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. పృథ్వీ చంద్ర మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాన్ని కందుకూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఆనర్స్ విత్ రీసెర్చ్ కోర్సులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-వెంకటాచలం: విక్రమసింహపురి యనివర్సిటీలో యూజీ 4వ సంవత్సరం ఆనర్స్ విత్ రిసెర్చ్ కోర్సుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ (బి.ఏ. తెలుగు, బి.ఏ. పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బీ.ఎస్సీ, స్టాటిస్టిక్స్) కోర్సులకు సంబంధించినది. 2024-2025 విద్యా సంవత్సరానికి ఈ కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులు 2024 ఆగస్టు 13 నుండి అప్లికేషన్ దాఖలు చేసుకోవచ్చు. అప్లికేషన్ ఇతర వివరాలకు వెబ్‌సైట్ సందర్శించగలరు. దరఖాస్తుకు చివరి తేదీ 2024 ఆగస్టు 22. ఈ కోర్సులలో చేరు అర్హత కల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని వి ఎస్‌యు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఎం. హనుమా రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.బి.సాయినాథ్ తెలిపారు.

ప్రజల మనిషి నరసింహం..

15న చేవూరులో సంస్మరణ సభ

ప్రజాశక్తి-గుడ్లూరు : నరసింహం.. గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో నూతలపాటి వెంకటసుబ్బయ్య లక్ష్మమ్మ దంపతులకు 1938లో సంతానంగా జన్మించారు..వెంకట సుబ్బయ్యకు ఏడుగురు సంతానం. నలుగురు మగపిల్లలు.. ముగ్గురు ఆడపిల్లలు.. పెద్ద కుటుంబం. కేవలం వ్యవసాయం మీద ఆధారపడి కుటుంబ పోషణ జరుపుకునే వారు. చాలీ చాలని వ్యవసాయంతో సతమతమవుతున్న వెంకటసుబ్బయ్య తన 4గురు కుమారులను బాగా చదివించి ఉన్నత స్థాయిలో చూడాలని కోరుకున్నారు. ఆయన కోరిక నరసింహం ద్వారా నెరవేరింది..

విద్యాభ్యాసం' : నేటి జవహర్ భారతి కాలేజీ ఆనాటి కావలి కాలేజీ గా ప్రసిద్ధిగాంచిన కాలేజీలో కామ్రేడ్ నరసింహం పియుసిలో ఉత్తీర్ణులయ్యారు. తండ్రి ఆశయాన్ని నెరవేర్చడం కోసం, తన తమ్ముళ్లను బాగా చదివించాలని పట్టుదలతో తన చదువుకు మధ్యలోనే స్వస్తి పలికి కుటుంబాన్ని పోషించడం.. తన తండ్రికి భారంగా ఉన్నందున తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ వ్యవసాయం మీద దృష్టికేంద్రీకరించాడు.

గుమస్తా నుంచి.. గ్రామ సర్పంచ్ దాకా..

కుటుంబం కోసం తన బావ సూదనగుంట వెంకటసుబ్బయ్య (జమ్మలపాలెం) సహకారంతో టంగుటూరు పోలిశెట్టి సోమ సుందరం పొగాకు కంపెనీలో అకౌంటెంట్ గా జీవితం ప్రారంభించారు. తన గ్రామంలోని నిరుపేద మహిళలకు ఆయన పనిచేసే కంపెనీలోనే ఉపాధి కల్పించారు. గ్రామ అభివద్ధి కోసం ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి, 1960- 64 మధ్య చేవూరు గ్రామ పోస్ట్ మాస్టర్గా నెలకు 50 రూపాయల జీతంతో ఉద్యోగంలో చేరాఉ. నిరుపేద బ్రాహ్మణుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం తండ్రి నాగరత్నం ఆ ఉద్యోగం తనకు ఇవ్వమని కోరిన పిదప, రాజీనామా చేసి అతనికి ఇచ్చేశారు. 1964లో చేవూరు పంచాయతీలోని ఏలూరుపాడు గ్రామ మధ్యతరగతి రైతు మద్దెన వెంకటసుబ్బయ్య కుమార్తె అనసూయమ్మను వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు. ఉన్నారు. తమ్ముళ్లు అక్క చెల్లెలు అంటే ఆయనకు ఎనలేని ప్రేమ. అన్న అంటే వారికి ఎక్కడలేని మమకారం.1964బి80వరకు వ్యవసాయం చేశారు. తన చదువుకు ఆటంకం కలిగిన, తన తమ్ముళ్లకు ఆటంకం కలగకూడదని, చే వూరు లో స్కూలు లేని కారణంగా కావలి లో ఒక ఒక అద్దె ఇల్లు తీసుకొని, తమ్ముళ్లను అక్కడ ఉంచి, తన అమ్మ, మమ్మలను, వారి దగ్గర వంట చేసి పెట్టే విధంగా ఏర్పాటు చేశారు. వారికి అవసరమైన ఆర్థిక సాయం అందించారు. పెద్ద తమ్ముడు కొండయ్య మధ్యలో చదువు ఆపేసి వ్యవసాయంలో స్థిరపడ్డారు. కావలి జవహర్ భారతి కాలేజీలో చదివిన ఎన్ . వెంకటేశ్వర్లు గ్రామ మునసబ్ గా విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గా పనిచేసి గ్రామ అభివద్ధికి అన్నకు తోడ్పాటు అందించారు. మరొక తమ్ముడు ఎన్ కష్ణమూర్తి హైకోర్టు అడ్వకేట్ గా స్థిరపడ్డారు తన పిల్లలు ఎం శ్రీనివాసరావు ఫ్లైట్ లెఫ్ట్ నెట్‌గా చేస్తున్నారు. పేద పిల్లలకు చదువులలో నైపుణ్య శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పిసు న్నారు. అల్లుళ్ళు బాసం వెంకటేశ్వర్లు, మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, కుమార్తెలు ఝాన్సీ విజయ ఉన్న త స్థాయిలో ఎదగటానికి ఆయన కషి చేశారు.

రాజకీయ నేపథ్యం : తన తమ్ముళ్ల జవహర్ భారతి చదివే సందర్భంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో చేరి అభ్యుదయ భావాలవైపు ఆకర్షితులైనారు. వీరి ప్రభావం కామ్రేడ్ నరసింహం గారి మీద పడింది. గ్రామాన్ని అభివద్ధి చేయాలని వీరు కంకణం కట్టుకున్నారు. సిపిఎం ద్వారానే ఈ వ్యవస్థ మారుతుంది అని దడ విశ్వాసంతో 1979లో సిపిఎం సభ్యత్వం తీసుకొని ఆ గ్రామంలో శాఖను ఏర్పాటు చేశారు.1988లో సిపిఎం కందుకూరు డివిజన్ కమిటీ సభ్యులుగా, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యునిగా పార్టీ ప్రజాసంఘాల అభివద్ధికి కషి చేశారు. ఎన్ వెంకటేశ్వర్లు, ఇరువురి బ్రహ్మయ్య, దన్నాసి పిచ్చయ్య, నీలపల్లి చెన్నయ్య, చేవూరి రామయ్య, రాజగోపాల్ తదితరులు సభ్యులుగా చేరి ఆయనకు అండగా నిలిచారు. వీటి కోసం ఆయన అహర్నిశలు కషి చేశారు. ప్రజల రోజువారి దైనందిన సమస్యలను తీసుకొని పనిచేయడం ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేశారు.

చివరి భూములకు నీరు అందించే పోరాటం

దళితులకు పేద రైతులకు మిట్ట కాలువ దగ్గర భూములు ఉన్నాయి. నీళ్ల రాని కారణంగా ప్రతి సంవత్సరం పంటలు నిండిపోతూనే ఉంటాయి. దీనికి కారణం పెద్ద రైతులు వీరి భూములకు నీళ్లు రానీయకుండా అడ్డుకుంటున్నారు. ఇది గమనించిన కామ్రేడ్ నరసింహ పెత్తందారులను ఎదిరించి దళితుల పేద రైతుల భూములకు నీరు తీసుకురావడంలో విశేష కషి చేశారు.

అందరికీ విద్య అందించడంలో కృషి

చేవూరు పంచాయతీలోని ప్రజలందరికీ విద్యను అందు బాటులోకి తీసుకురావడం కోసం కషి చేశారు. 1981 వరకు చేవూరు ఏలూరుపాడు శాంతినగర్ గ్రామాలలో బడులు లేవు. చెట్ల క్రింద, గ్రామసావిడి లో ధనవంతుల పిల్లలు మాత్రమే చదువుకునేవాళ్ళు. వీరి కషి ఫలితంగా చేవూరు ఆది ఆంధ్ర కాలనీలో, ఊరిలో మెయిన్ స్కూలు, ప్రభుత్వ హైస్కూలు, ప్రవేట్ చైతన్య స్కూలు, గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటులో నరసింహ గారు కీలక పాత్ర వహించారు.

అభివద్ధి పథంలో చేవూరు పంచాయతీ

ప్రజలలో మమేకమై పనిచేసిన కారణంగా 1981 పంచాయితీ ఎన్నికల్లో నక్కల వెంకటసుబ్బయ్య పై 91 ఓట్ల మెజారిటీతో సర్పంచిగా గెలుపొందారు. 1988 రెండవసారి జరిగిన ఎన్నికల్లో 500 మెజార్టీతో పర్రే రమణయ్య ను,3వ సారి 1995లో జరిగిన ఎన్నికల్లో, దేవల్ల కమలమ్మ ను 70 ఓట్ల మెజార్టీతో గెలిపించారు. అంటే సుమారు 19 సంవత్సరాలు సిపిఎం సారథ్యంలో, నరసింహం నాయకత్వంలో చేవూరు గ్రామాన్ని అభివద్ధి పదంలో నడపడానికి ఎనలేని కషి చేశారు. రాజకీయ పార్టీలతో నిమిత్తం లేకుండా అందరికీ సుమారు 380 ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. ఆనాటి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య సహకారంతో 700 మందికి పక్కా గహాలు నిర్మించి ఇచ్చారు వందల ఎకరాలు పేదలకు భూములు పంచిపెట్టారు. పెద్ద రైతులు ఆక్రమించిన గడ్డివాములను తొలగించి 25 ఎకరాలు 81 మందికి ఎస్టీలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు.

సామాజిక న్యాయం ఇంటి నుంచే ప్రారంభం

వీరి కుటుంబానికి కులమత బేధాలు లేవు. కులం లేదు మతం లేదు, మానవత్వమే మా అభిమతం అని, ఆచరణలో రుజువు చేశారు. దళితులను గిరిజనులను పేర్లతో మర్యాదగా పిలిచి, ఇంట్లో కుర్చీలలో కూర్చోబెట్టిన మొట్టమొదటి కుటుంబం వీరిదే. అదేవిధంగా సనాతన ధర్మాలకు స్వస్తి పలికి సాంఘిక వివాహాలకు ప్రోత్సాహం అందించారు. ఇది తన ఇంటి నుండి ప్రారంభం కావాలని వారి ముగ్గురు తమ్ముళ్లకు వేదమంత్రాలు పౌరోహిత్యంతో కాకుండా, కమ్యూనిస్టు పద్ధతులలో సాంఘిక వివాహాలు జరిపించారు.జీవించినంత కాలం సేవ చేశారు. తన మరణానంతరం కూడా నా యొక్క దేహం, వైద్య విద్యార్థులకు ప్రయోగశాలగా ఉపయోగపడాలని, ఆయన కోరిక మేరకు వారి కుటుంబ సభ్యులు, ప్రార్థివ దేహాన్ని ఒంగోలు రిమ్స్ హాస్పటల్ లోని మెడికల్ కాలేజీకి దానం చేశారు. ఆయన మన మధ్య లేకపోవడం కుటుంబానికి ప్రజలకు సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన ఆయన సాధన కోసం ఆగస్టు 15న జరిగే సంస్మరణ సభలో, ఆయన శ్రేయోభిలాషులు పార్టీ నాయకులు సభ్యులు ప్రజలు కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కుమారుడు నూతలపాటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

నూతలపాటి నరసింహం..(ఫైల్)



నరసింహం దంపతులు

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి
గ్రామసభలు 16వ తేదీ నుంచి జరుగుతాయని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎం.సుభద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ 16న కుర్రపల్లి, 17న శకునాలపల్లి, 20న పుల్లాయపల్లి, 21న కొటాయపల్లి, 22న పప్పులవారిపల్లి, 23న ఆర్లపడియ, 24న కృష్ణంపల్లి, 27న గన్నేపల్లి, 28న గండిపాలెం, 29న చాడేపల్లి, 30న తిరుమలాపురం, 31న గుడినరవ, సెప్టెంబర్ 3న ఎస్ వి చింతల, 4న అప్పసముద్రం, 5న బండగానిపల్లి, 6న జి.చెరువుపల్లి,10న కొండాయపాలెం, 11న ఉదయగిరి పంచాయతీల్లో జరుగుతాయని భూ సమస్యలు ఉన్న ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పండ్లు, స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం విశ్వనాథ రావు పంచాయతీకి చెందిన రైల్వే కార్మికుడు సురేష్ తల్లి 6వ వర్ధంతి సందర్భంగా మంగళవారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధారం కేంద్రంలో భోజనాలు, పండ్లు స్వీట్లను వారి కుటుంబ సభ్యులు, బివిఆర్ యువసేన అధ్యక్షులు షమీవుల్లా అందజేశారు. ఈ సందర్భంగా యువసేన అధ్యక్షులు షమీవుల్లా మాట్లాడుతూ సురేష్ మంచి మనసుతో ఆదరణ కేంద్రంలోని అనాథలకు భోజనం అందించడం వారి మంచి మనసుకు నిదర్శనమని, కుటుంబ సభ్యులైన జోషి గత 20యేళ్ల నుంచి కుష్టు రోగులకు సహాయ సహకారాలు అందించడన్నారు. సురేష్ కళ్యాణి దంపతులను అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ సింహాద్రి, దస్త్రేయ శ్రీధర్ రావు, సురేష్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది..

ప్రజాశక్తి-కోవూరు
రక్తదానం ప్రాణదానంతో సమానమని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలో మురారి మనోజ్ కుమార్ జయంతి సందర్భంగా మురారి మనోజ్ కుమార్ సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదానం, పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ మురారి మనోజ్ కుమార్ జయంతి సందర్భంగా ఆయన తండ్రి మురారి వెంకటశేషయ్య సేవా సమితిని ఏర్పాటుచేసి పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం శుభపరిణామమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. రక్తదానం చేస్తున్న యువకులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. తెదేపా సీనియర్ నాయకులు గూటూరు శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ మురారి మనోజ్ కుమార్ చాలా మంచి యువకుడన్నారు. ఆయన ఆశయాలను వెంకటశేషయ్య నెరవేర్చడం అభినందనీయమన్నారు. పేదప్రజలకు సేవచేయాలనే ఆశయం చాలా గొప్పదన్నారు. సర్పంచ్ యేడెం లక్ష్మీకుమారి మాట్లాడుతూ మనోజ్ కుమార్ సేవాసమితి ద్వారా పేదప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మనోజ్‌కుమార్ ఆశయాలను వెంకటశేషయ్య నెరవేర్చడం అభినందనీయమన్నారు.

పూర్వ విద్యార్థి మృతికి సంతాపం

ప్రజాశక్తి-కావలి
వెంగళరావు నగర్ స్థానిక మున్సిపల్ ఉన్నత సి.బి.ఎస్. పాఠశాల నందు సోమవారం బైల్ల్ పనికివెళ్లిన పాఠశాల పూర్వ విద్యార్థి తన్నీరు అశోక్ కరెంటు షాకుకు గురై, మరణించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ పాఠశాల ఆవరణలో చిత్రపటం ఉంచి, పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఒక మంచి ప్రవర్తన కలిగిన విద్యార్థి అని మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థి అని చదువుతూనే పనికి పోయేవాడని తెలియజేస్తూ చదివే వయసులో కాలేజీకి పోయి ఉంటే ఈ ఉపద్రవం వచ్చి ఉండేది కాదని తెలియజేశారు. ఎన్‌సిసి ఆఫీసర్ సీనియర్ ఉపాధ్యాయులు బి.శంతకుమార్, బి.శర్మణి, కె.ఎస్.ఆంజనేయ అలి, షేక్.సాబిరా బేగమ్, ఐ.శ్రీనివాసులు, ఎ.శ్రీలక్ష్మి, కె.విజయ లక్ష్మి, బి.సుమన, ఎ.వి.సుబ్బయ్య, కె.ఏసురత్నం, విద్యార్థులు నివాళులర్పించారు.

బుచ్చిలో 'మీకు తెలుసా..'

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం
బుచ్చిరెడ్డిపాళెం మండలం హై స్కూల్లో " మీకు తెలుసా" అనే ప్రోగ్రాంని చిల్డ్రన్ ఫౌండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం వారి ఆధ్వర్యంలో (10వ) క్లాస్ విద్యార్థులకు హెచ్‌ఐవి ఎలా వస్తుంది అనే దాని పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమానికి స్కూల్ హెడ్ మాస్టర్, టీచర్స్, లింక్ వర్కర్స్ స్కీం సూపర్ వైజర్, మెంబర్స్ పాల్గొన్నారు.

సిఐ ఫిరోజ్‌ను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-కావలి
కావలి 1వ పట్టణ సి.ఐ. షేక్.ఫిరోజ్‌ను జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్, సూరిపోగు రాజేష్, ఐటి కో-ఆర్డినేటర్ పసుపులేటి బాలు, ఇమ్మాన్యుయేల్, పొబ్బల రఘువర్మ, బెల్లంకొండ మస్తాన్ బాబు, బొమ్మల ఆగస్టిన్ మంద శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి
కావలి పట్టణంలోని టిడ్కో ఇళ్ల సముదాయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రతివారం టిడ్కో ఇళ్ల వద్ద వైద్య శిబిరం నిర్వహించాలన్న కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాలతో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీజిత సహకారంతో కావలి పట్టణ టిడిపి గృహ సముదాయాల ఇన్‌చార్జి గుత్తికొండ కిషోర్‌బాబు ఆధ్వర్యంలో వైకుంఠపురం పిహెచ్‌సి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టిడ్కో ఇళ్ల వద్ద వారానికొకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయనుండడంతో స్థానిక ప్రజలు ఎంఎల్ఎకు ధన్యవాదాలు తెలిపారు.

అవయవదానంపై అవగాహన

ప్రజాశక్తి-కావలి
ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ఒట్టూరు ఎపి మోడల్ స్కూల్‌లో కావలి రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 400మంది విద్యార్థులకు రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వారి సహకారంతో ఉచిత రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు, అగర్వాల్ ఐ క్లినిక్ వారి సహకారంతో కంటిపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ ఇందిరా అనిల్ కుమారి, ఎన్‌సిసి అధికారి సిహెచ్ జయరాం, రోటరీ క్లబ్ ఆఫ్ కావలి అధ్యక్షులు ఎన్ లక్ష్మిరాం, కార్యదర్శి మొగిల్ నవీన్ బేగ్, రెడ్‌క్రాస్ డాక్టర్ కె మాధవరెడ్డి, చెన్నంశెట్టి దినేష్, రెడ్‌క్రాస్ సిబ్బంది పద్మావతి, శేషమ్మ వెంకటేశ్వర్లరెడ్డి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని పెద్దమాచనూరు గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తిని కృష్ణాపురం పోలీసులు గుర్తించారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన వ్యక్తి ఎవరైనా తెలిస్తే స్థానిక మర్రిపాడు పోలీస్ స్టేషన్, ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో సంప్రదించాలని కోరారు. మర్రిపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సెల్ నెంబర్ 9440627746, హెడ్ కానిస్టేబుల్ 9866855218 సంప్రదించాలన్నారు.

పొగాకు వేలం ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డు చైర్మన్ సి.హెచ్.యశ్వంత్ కుమార్, వైస్ చైర్మన్ జి.వాసుబాబు మంగళవారం పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని సందర్శించి పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పొగాకు రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 2024 పంట కాలానికి పొగాకు బోర్డ్ ఆంధ్రప్రదేశ్‌కు 142 మిలియన్ కిలోలు పొగాకు పండించడానికి అనుమతించగా రైతులు దాదాపు 200మిలియన్ కిలోలు పైగా పొగాకు పండించారన్నారు. అనుమతించిన పొగాకు కన్నా అదనంగా పండించిన పొగాకుకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అమ్ముకొనుటకు పొగాకు బోర్డు అనుమతించిందన్నారు. 2024-25 పంట కాలానికి ఆంధ్రప్రదేశ్‌లో 167 మిలియన్ కిలోలు పొగాకు పండించడానికి అనుమతిలభించింది. తేలిక నెలలు (ఎస్ఎల్ఎస్)కు బ్యారెన్ 4275 కిలోలు పొగాకు పండించడానికి అనుమతించిందన్నారు. బ్యారెన్ రిజిస్ట్రేషన్‌లు ఆగస్టు 28 నుండి ప్రారంభం అవుతాయని తెలియజేశారు. ప్రపంచంలో ప్రతీ దేశంలో పొగాకు అధికంగా పడించడం వల్ల వచ్చే పంట కాలంలో పొగాకు డిమాండ్ ఎంత వరకు ఉంటుందో చెప్పలేమన్నారు. గత మూడు సంవత్సరాల పొగాకు ధరలను చూచి అధిక పొగాకును పండించవద్దని, పొగాకు బోర్డ్ అనుమతి మేరకే పొగాకును పండించాలని, ఉత్తమ యాజమాన్య పద్ధతుల ద్వారా నాన్యమైన పొగాకును మాత్రమే పండించాలన్నారు. రాబోయే పంట కాలానికి ఉత్పత్తి నియంత్రణ అవసరం గురించి తెలియజేశారు. అలాగే బ్యారెన్‌లు, పొలాలు కౌలుకు అధిక ధరలకు తీసుకోవడం వల్ల తీవ్రంగా నష్టపోతారన్నారు. పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమానికి కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో పొగాకు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్, రైతుసంఘం నాయకులు జి.నరసప నాయుడు, ఎ.జనార్ధన్ నాయుడు, పోగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

డిఎ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట
రైల్వే కార్మికులకు 18 నెలలుగా ఆగిన డిఎ బకాయిలను విడుదల చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ చైర్మన్ శేఖర్‌బాబు డిమాండ్ చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రైల్వే యూనియన్ కార్మికులు సిఎండబ్ల్యు ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ చైర్మన్ శేఖర్ బాబు మాట్లాడుతూ రైల్వే కార్మికులకు రావాల్సిన 18 నెలల డిఎ బకాయిలు వెంటనే ఇవ్వాలని, ఎన్‌పిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, 8వ వేతన సంఘం ఏర్పాటు చేసి 1.1.2026 నుండి వేతన సవరణ చేయాలని తెలిపారు. మహిళలను ట్రాక్‌మెన్, రన్నింగ్ డిపార్ట్మెంటు నుండి ఇతర డిపార్ట్మెంట్‌లకు మార్చాలని, 8గంటల పని దినాలు చేయాలని, హెచ్‌ఆర్ఎ 25శాతం చేయాలని, లోకో పైలట్లకు వారాంతర విశ్రాంతి 46 గంటలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ సిహెచ్ వెంకటేశ్వర్లు, యూనియన్ సభ్యులు మైకేల్, మధు, శ్రీహరి, రఘు, క్రాంతి, మాధవ, మహీంద్రా, రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న రైల్వే కార్మికులు

మాట్లాడుతున్న పూనూరు రామకృష్ణారెడ్డి

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-జలదంకి
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నవరం టిడిపి యువ నాయకులు పూనూరు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్నవరం సచివాలయంలో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ బృందం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడు 100రోజుల పనిని పూర్తి చేసుకుని ఆర్థిక స్వావలంబన పొందాలని కోరారు. ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రైతులకు చేయూత ఇచ్చేందుకు ఈ పథకం ద్వారా పలు పనులను చేపడుతుందన్నారు. మీకు సంబంధిత అధికారులు పనులు కల్పించకుండా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తాము మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. పంచాయతీ పరిధిలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం అధికారి డిఆర్‌పి డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ డి.క్రిష్ణవ సంతృప్తి వ్యక్తం చేశారు. జరిగిన పనుల వివరాలను కూలీలకు అందజేసిన నగదు వివరాలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఒ శ్యామల, ఎంపిటిసి కోర్పుపాటి మహేదేవరెడ్డి, గుమ్మడి రమేష్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, అల్లి శ్రీనివాసులు, రమేష్ రెడ్డి, దేవరపల్లి చిన్న పేరారెడ్డి, వేల్పుల మధు, పి.అచ్చయ్య, పి.కొండయ్యనాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-మర్రిపాడు
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హరిక్రిష్ణ సూచనల మేరకు ఉపాధ్యాయుల సహకారంతో ఆంగ్ల ఉపాధ్యాయులు సిహెచ్ వి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పిల్లలలో ఆటపాటలు మనోవికాసం, దేహదారుఢ్యం పెంపొందించడానికి ఎంతో సహాయ పడుతాయని తెలిపారు. పిల్లలు మంచి జ్ఞానవంతులుగా తయారవుతారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, సిహెచ్ నరసింహులు, విజయ కుమార్, మస్తాన్‌ఖాన్, సుజాత, నిర్మల, పిఇటి బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశానికి మంత్రి ఆనం హాజరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
బుధవారం నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆ సమావేశానికి హాజరుకానున్నారని మంగళవారం మంత్రి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరుకానున్నారు.

సిఐను కలిసిన ట్రస్టు సభ్యులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన గంగాధర్ రావును ఆత్మకూరుకు చెందిన డాక్టర్ పెంచల దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. తమ ట్రస్టు తరపున చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సిఐను కలిసిన వారిలో ట్రస్టు సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్, ఆది యాదవ్, రహీం, హయత్ భాషాలు ఉన్నారు.

యువతే రాష్ట్ర భవిష్యత్తు

ప్రజాశక్తి-విడవలూరు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దిశానిర్దేశం చేసే శక్తి యువతకు ఉందని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండల కేంద్రంలోని హైస్కూల్, పిఆర్ఆర్, విఎస్ కళాశాలలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందచేసే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కళాశాలకు విచ్చేసిన ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డికి విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్ఎ కళాశాల వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బమ్మ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డిఎస్‌సిపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండదన్నారు. విద్యార్థులకు క్రమ శిక్షణ చాలా అవసరమని, నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఎపి భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని కృషి, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యా రంగానికి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాలకు సంబంధించి ఏ అవసరమొచ్చినా తనను సంప్రదించాలని కోరారు. కష్టపడి చదివి మీ గురువులకు, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో డిఇఒ మధుబాబు, ఎంఇఒ నాగాపద్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుజాత, డాక్టర్ ఈశ్వర్, టిడిపి ముఖ్య నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, చలంచర్ల కామేశ్వరమ్మ, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ఆవుల వాసు, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, తదితరులున్నారు.

స్కూల్ బ్యాగును అందజేస్తున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

హాస్టల్ వార్డెన్ ఆకస్మిక మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని కంప సముద్రం ఎస్‌సి హాస్టల్ వార్డెన్ మాలపాటి అంకయ్య మంగళవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన ఉదయం మర్రిపాడు నుండి కంపసముద్రం హాస్టల్‌కు మోటార్ బైక్‌పై వెళ్తుండగా పెగళ్లపాడు వద్ద తీవ్రమైన గుండెపోటు రావడంతో మోటార్ బైకు ఆపిన వెంటనే కుప్పకూలి మృతి చెందారు. ఆయన విధులు నిర్వహించిన ప్రతిచోట పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని, హాస్టల్ విద్యార్థులను కన్నబిడ్డలుగా చూసుకునే వారని అటువంటి వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో మర్రిపాడు, పలు గ్రామాల ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన మృతికి మండలంలోని బ్రాహ్మణపల్లి, మర్రిపాడు హాస్టల్ వార్డెన్లు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండలంలోని తూర్పు చెన్నంపల్లి గ్రామంలో ఆదర్శ స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మెన్ ఆదయ్య ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ తిరుపతి వారితో డాక్టర్ కేశవ్, కృష్ణవేణి, స్వర్ణకుమార్ బృందంతో 120మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేయించారు. వారిలో 60మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలకు తమ సంస్థ ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో లార్డ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ నూనె ప్రసాద్, మాజీ బిపిఎం గడుపుటి కొండయ్య, గొల్లపల్లి నాగేశ్వరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారులతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కలెక్టర్ ఒ.ఆనంద్ సోమవారం ఆర్‌డిఒ, ఇతర మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై ఆదేశాలు జారీ చేయడంతో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని వ్యవసాయాధికారులతో మంగళవారం ఆర్‌డిఒ మధులత సమీక్ష నిర్వహించారు. కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు, ఈ క్రాపింగ్ బుకింగ్ మండల పరిధిలో వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి రైతు వీటిని సద్వినియోగం చేసుకునేలా వారికి తెలపాలన్నారు. సిసిఆర్‌సి కార్డుల ద్వారా కౌలు రైతులకు జరిగే మేలును గురించి వివరించాలని వారికి సూచించారు. ఆమెవెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధులత

బాలికల విద్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి
నందిపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జీ జె.అంజయ్య మంగళవారం పర్యటించారు. అనంతరం ఆయన విద్యాలయంలోని తరగతి గదులు వంటగది తనిఖీ చేసి విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యాలయానికి సరఫరా అయ్యే కూరగాయలు నాణ్యతగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ విద్యాలయానికి నాణ్యమైన కూరగాయలను అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులు కోతులు బెడద అధికంగా ఉందని దాడులకు దిగుతున్నాయని తెలపడంతో సమస్య సత్వర పరిష్కారం కావాలని ఆదేశించారు. విద్యాలయంలో ఆయన మొక్కను నాటి ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

విద్యార్థులతో మాట్లడుతున్న జడ్జీ అంజయ్య

'బ్లెస్డ్' హోమ్‌లో సందర్శన

ప్రజాశక్తి-కావలి
కావలి పట్టణంలోని కచేరిమిట్ట వద్ద 'మీ కోసం స్వచ్ఛంద సేవాసంస్థ' వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి.దిలీప్‌కుమార్ నిర్వహిస్తున్న "బ్లెస్డ్‌హోమ్"ను టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆ హోమ్‌లోని పేద విద్యార్థిని విద్యార్థులకు వన నైపుణ్యాలు, కెరీర్ గైడెన్స్‌కు సంబంధించి సూచనలు ఇచ్చారు. సమావేశంలో రాచగిరి. బాబ్జి, విద్యార్థుల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి
ఎంఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ నరసింహులు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకం నిషేధంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కళాశాలల్లో చదివే విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాల వాడకానికి బానిసలు కాకుడదన్నారు. వాటి వల్ల తీవ్రంగా నష్టపోతారన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.వెంకట సుబ్బయ్య, ఐక్యు ఎసి కోఆర్డినేటర్ కె.సి విక్రమ్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి

ఎంఎల్ఎను కలిసిన రవిచంద్ర

ప్రజాశక్తి-బిట్రగుంట
ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని మంగళవారం శ్రీ విఘ్నేశ్వర రామలింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు బత్తుల రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోగోలు మండలం విశ్వనాథరావు పంచాయతీ రామస్వామిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ విఘ్నేశ్వర రామలింగేశ్వర స్వామి ఆలయం ధ్వజస్తంభం, నవగ్రహాలు శంకుస్థాపన ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆగస్టు 30న నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని వారి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా ఆహ్వానించామని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండలం రామస్వామిపాలెం ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు పిచికారి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో కొత్తగా ఎన్నికైన పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉదయగిరి బాలకృష్ణ తనసొంత నిధులతో పాఠశాల ఆవరణలో గడ్డి మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, చైర్మన్‌ను అభినందించారు. పాఠశాలకు ఏమైనా అవసరమైతే తమదృష్టికి తీసుకువస్తే రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఆయనవెంట పులిగర్ల వెంకటసుబ్బయ్య, ఆకుల నాగరాజు, ముక్కు వెంకట్రావు తదితరులు ఉన్నారు.

సర్పంచ్, కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి
మండలంలోని సర్పంచులు, కార్యదర్శులకు మూడు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం మండల పరిధిలోని గండిపాలెం ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి డి.ఈశ్వరమ్మ గండిపాలెంలోని చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద క్షేత్ర పరిశీలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛ మిత్రలు సేకరించిన తడి పొడి చెత్త సంపద కేంద్రాలకు తరలించి సంపద సృష్టించే విధంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సంపద సృష్టించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులను సంపద సృష్టిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధితో పాటు సంపద సృష్టిపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. అనంతరం గ్రామంలో సంపద కేంద్రంలో ప్రత్యక్షంగా తడి పొడి చెత్తను సేకరించి సంపద ప్రయోగం చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎన్.మల్లికార్జున, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-కోవూరు : సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతోనే గ్రామపంచాయతీ ల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం అన్నారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులు .సర్పంచులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అంశాలు .సంక్షేమ పథకాల అమ్ములు విధానాలను ఎప్పటికప్పుడు సర్పంచులకు కార్యదర్శులకు తెలియజేయాలని సూచించారు. సర్పంచుల అధికారాన్ని సక్రమంగా అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి డేవిడ్, సీనియర్ అసిస్టెంట్ సురేష్, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం నూతన ఎంపిడిఒగా మంగళవారం ఎ వి సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని, వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒ సుబ్బారావును సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.

రెవెన్యూ సదస్సులపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
రాష్ట్ర ప్రభుత్వం 16వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రతి పంచాయతీలో రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందని, ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకునేలా వారికి తహశీల్దార్లు, సిబ్బంది అవగాహన కల్పించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ కరణం మధులత డివిజన్ పరిధిలోని తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లతో రెవెన్యూ సదస్సులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి మండలంలో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని, ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సు తేదీలను ప్రజలకు తెలిసేలా టాంటాం, పత్రికా ప్రకటనలు ఇచ్చి ముమ్మరంగా ప్రచారం చేపట్టాలని తహశీల్దార్లను ఆదేశించారు. గ్రామాల్లో సుధీర్ఘంగా ఉన్న రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని, ఇందుకు సంబంధించి షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ఫీల్డ్ విజిట్‌కు సర్పంచ్‌లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకునేందుకు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఇస్తున్న మూడురోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మంగళవారం వారు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లారు. మండలంలోని నల్లపరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తడిచెత్త, పొడి చెత్త, వర్మికంపోస్టు, నాడెప్‌ల గురించి తెలుసుకున్నారు. తమ గ్రామ పంచాయతీల పరిధిలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకునేలా చేయవచ్చని సూచించారు.

ఫీల్డ్ విజిట్‌కు వెళ్తున్న సర్పంచ్‌లు, కార్యదర్శులు

ప్రజాశక్తి-సంగం : మండలంలోని కోలగట్ల పంచాయతీలు హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవరోజు ఫీల్డ్ విజిట్‌లో భాగంగా కోలగట్ల చెత్త సంపదతయారు కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ పంచాయతీ సర్పంచులకు తడిచెత్త, పోడి చెత్త, వర్మీ కంపోస్టు, నాడెప్‌లు గురించి విస్తరణాధికారి అప్పాజీ (పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి) వారు చక్కగా వివరించారు.